# Evening engg courses may shift to 4 years

## Universities aim to reduce academic burden on working professionals

CITY BUREAU
HYDERABAD

Evening undergraduate engineering programmes for working professionals may soon be extended from three to four years. This move is aimed at reducing academic pressure and helping professionals better manage their work and studies. However, there will be no change in the fee structure of these programmes.

The move by Osmania University and Jawaharlal Nehru Technological University (JNTU)-Hyderabad follows representations from working professionals who sought an extension of the programme duration to better balance their work and academics.

Presently, the programme mandates the completion of four subjects per semester. Following the extension of the programme duration, the number of subjects per semester is expected to be reduced to three. "The AICTE has mandated a minimum of three years for working professionals to complete their UG engineering. In view of representations from professionals, we are planning to change the programme duration from three to four years. We will shortly announce the decision," a senior official said.

The All India Council for Technical Education had launched the evening BE/BTech programmes for diploma holders in engineering who are working professionals and will be admitted to second-year UG engineering programmes. Classes will be conducted from 6 pm to 9 pm on weekdays and throughout the day on weekends.

Further, commencing this year, an entrance examination will be conducted for admissions to the evening BE/BTech programmes. The entrance test, which will be on the lines of the Telangana Engineering Common Entrance Test (TG ECET), will be held in OMR-based mode.

The 100-mark examination will have 90 per cent questions from respective subject and 10 per cent questions from mathematics.

An admission notification will be issued by Osmania University in about a week. Eleven colleges - Osmania University College of Engineering, Abdul Kalam Institute of Technological Sciences, AnuBose Institute of Technology, Jayaprakash Narayan College of Engineering, MGIT, Siddhartha Institute of Engineering and Technology, St Peter's Engineering College, VNR Vignana Jyothi Institute of Engineering and Technology, MVSR, Methodist College of Engineering and Technology, and Stanley College of Engineering and Technology for Women - are offering evening BE/BTech programmes.

Programmes on offer are civil engineering, computer science and engineering, electrical engineering, electronics and communication engineering, mechanical engineering, and metallurgical engineering. Around 500 seats are expected to be available for admissions.

# ప్రశాంతంగా టీజీ పీజీఈసెట్ 2026

- **తొలిరోజు ఉదయం 81 శాతం, మధ్యాహ్నం 75.07 శాతం హాజరు**
- **హైదరాబాద్, వరంగల్ కేంద్రాల్లో ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు**
- **పరీక్షల సరళిని పరిశీలించిన ఉన్నత విద్యామండలి, జేఎన్‌టీయూహెచ్ అధికారులు**

**భూమి శ్రీనివాస్ రెడ్డి, నవభూమి ప్రతినిధి, మే 30:** తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి పక్షాన జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టీజీ పీజీఈసెట్ 2026 ప్రవేశ పరీక్షలు శనివారం (మే 30) ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 2026, 2027 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, అనుబంధ ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ కళాశాలల్లో ఫుల్ టైమ్ ఎం.ఈ, ఎం.టెక్, ఎం.ఫార్మసీ, ఎం.ఆర్క్, ఫార్మా.డీ (పీబీ) కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు టీజీ పీజీఈసెట్ కన్వీనర్, జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వరరావు ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. మే 30న షెడ్యూల్ ప్రకారం ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో ఆన్‌లైన్ (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) విధానంలో పరీక్షలు పకడ్బందీగా జరిగాయి. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన తొలి సెషన్‌లో ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, టెక్స్‌టైల్ టెక్నాలజీ, మైనింగ్ ఇంజినీరింగ్ సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన రెండో సెషన్‌లో ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్, బయోమెడికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ ఇంజినీరింగ్ తదితర సబ్జెక్టులకు పరీక్షలు జరిగాయి.

హైదరాబాద్, వరంగల్ నగరాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఉదయం సెషన్ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 200 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, 162 మంది (81.00 శాతం) హాజరయ్యారు. వీరిలో హైదరాబాద్ కేంద్రాల నుంచి 133 మంది, వరంగల్ నుంచి 29 మంది పరీక్ష రాశారు. మధ్యాహ్నం జరిగిన రెండో సెషన్‌కు 337 మంది నమోదు చేసుకోగా, 253 మంది పరీక్షకు హాజరై 75.07 శాతం హాజరు నమోదు చేశారు. మధ్యాహ్నం సెషన్‌లో హైదరాబాద్ నుంచి 221 మంది, వరంగల్ నుంచి 32 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు అధికారులు తెలిపారు.

**అధికారుల స్వయం పర్యవేక్షణ..**

టీజీ పీజీఈసెట్ 2026 పరీక్షల ప్రారంభోత్సవాన్ని, కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ప్రక్రియను పలువురు ఉన్నతాధికారులు స్వయంగా పర్యవేక్షించారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, జేఎన్‌టీయూహెచ్ వీసీ, పీజీఈసెట్ చైర్మన్ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి, పీజీఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వరరావు, జేఎన్‌టీయూహెచ్ రెక్టార్ ప్రొఫెసర్ కె.విజయ కుమార్ రెడ్డి, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, పీజీఈసెట్ కో కన్వీనర్ ప్రొఫెసర్ టి.శ్రీకాంత్, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్.తారా కల్యాణి తదితరులు ఈ బృందంలో ఉన్నారు.